GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS

T MEDIA


న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్: 8919710365

మా సేవలు: ఉపన్యాసాలకు పాయింట్లు, ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్

Please Subscribe : tmedia.net.in

సంపుటి : 6 | సంచిక : 231 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 07-04-2024 | పేజీలు : 3




# తుక్కుగూడలో 'కాంగ్రెస్' జన జాతర సభ

- మేనిఫెస్టో ఆవిష్కరణ
- దేశప్రజల వాణి మా మ్యానిఫెస్టో
- ఆధారాలు దొరక్కుండా నదిలో పడేశారు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**టీ మీడియా, ఏప్రిల్ 6, తుక్కుగూడ( హైదరాబాద్ ):** కేంద్రంలో అధికార పగ్గాలు చేపట్టాలని ఉవ్విళ్లూరుతున్న కాంగ్రెస్ .. తెలంగాణ నుంచి లోక్‌సభ ఎన్నికల సమరశంఖాన్ని పూరించింది తుక్కుగూడ నుంచి జనజాతర సభ ద్వారా ప్రచారానికి శ్రీకారంచుట్టింది .తెలంగాణలో లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి హాజరయ్యారు రాహుల్ గాంధీ. వెంట కాంగ్రెస్ అగ్రనేతలు మున్షీ, కేసీ వేణుగోపాల్ ఉన్నారు. ఐదు గ్యారెంటీల పత్రం పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ మంత్రులు కూడా వేదికపై కూర్చున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మంచి జోష్ మీద కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికల్లోనూ తెలంగాణలో రెండంకెల స్థానాలను కైవసం చేసుకోవాలని తీవ్ర ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారానికి తుక్కుగూడ నుంచి సమరశంఖాన్ని పూరించింది. అందరి సమక్షంలో తుక్కుగూడ జనజాతర సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఆవిష్కరించారు రాహుల్ గాంధీ. తెలంగాణకు సంబంధించి మేనిఫెస్టోలో 23 అంశాలు పొందుపరిచారు. కొన్ని నెలల క్రితం తెలంగాణకు చేసిన వాగ్దానం ప్రకారం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. తెలంగాణలో హామీలు నెరవేర్చినట్లు దేశంలోనూ మాట నిలబెట్టుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులకు రూ.లక్ష జీతంతో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఐదు న్యాయసూత్రాలు భారతీయుల ఆత్మగా అభివర్ణించారు.తాము అధికారంలోకి వస్తే దేశంలోని యువతకు శిక్షణా కార్యక్రమాలు పెట్టబోతున్నామని వెల్లడించారు. ఏం చేయగలమో అదే మేనిఫెస్టోలో పెట్టామని వివరించారు. మోదీ అధికారంలోకి వచ్చాక దేశ ప్రజలు నిరుపేదలయ్యారని విమర్శించారు. తెలంగాణలో ఇప్పటి వరకు 30 వేల ఉద్యోగాలిచ్చామని.. మరో 50 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామన్నారు. పేదల ప్రతి ఇంటికి రూ.500కు గ్యాస్ సిలిండర్ వచ్చేలా చేశామన్నారు. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటే తమ మేనిఫెస్టో అని చెప్పారు. నారీ న్యాయ్‌తో దేశ ముఖ చిత్రం మారబోతోందని తెలిపారు. ప్రతి మహిళ ఖాతాలోకి రూ.లక్ష నగదు జమ చేస్తామని హామీ ఇచ్చారు. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు.దేశంలో నిత్యం 30 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. తాము అధికారంలోకి రాగానే రైతుల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని హామీల వర్షం కురిపించారు. స్వామినాథన్ ఫార్ములా ప్రకారం రైతులకు మద్దతు ధర ఇస్తామని చెప్పారు. దేశంలో 50 శాతం మంది వెనుకబడిన వర్గాలే ఉన్నాయన్నారు. బడుగుల జానాభా 50 శాతం ఉంటే ఆదాయం 5 శాతమే ఉందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు కల్పిస్తామని చెప్పారు. గతంలో ఉన్న సీఎం ప్రభుత్వాన్ని ఎలా నడిపించారో మీ అందరికీ తెలుసన్నారు. వేల మంది ఫోన్లను కేసీఆర్ ట్యాప్ చేయించారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తన పని మొదలు పెట్టిందన్నారు. అందుకే నిజం మీ ముందుందని తెలిపారు.

### ట్యాపింగ్ ఆధారాలు దొరక్కుండా నదిలో పడేశారు

గతంలో కేసీఆర్ ప్రభుత్వం వేలాది మంది ఫోన్లను ట్యాపింగ్ చేసిందని చెప్పారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీమాట్లాడుతూ.. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం వేలాది మంది ఫోన్లను ట్యాపింగ్ చేసిందని చెప్పారు.ప్రభుత్వం మారిన తర్వాత ఆధారాలను ధ్వంసం చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు దొరక్కుండా నదిలో పడేశాని అన్నారు. తెలంగాణ సర్కార్ విచారణ మొదలు పెట్టిందని, అన్నీ బయటకు వస్తాయని చెప్పారు. కేసీఆర్ లాగానే.. మోదీ కూడా అదే చేశారని తెలిపారు.

### ప్రపంచంలోనే పెద్ద స్కామ్

ఎలక్ట్రోరల్ బాండ్స్ ప్రపంచంలోనే పెద్ద స్కామ్ అని రాహుల్ గాంధీ చెప్పారు. సీబీఐతో బెదిరించి అదే కంపెనీలతో ఎలక్ట్రోరల్ బాండ్స్ తో బీజేపీ వసూల్ చేసిందని అన్నారు. తెలంగాణలో బీజేపీ బీ టీమ్ ను ఓడించామని, రేపు బీజేపీని ఓడిస్తామని తెలిపారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందని చెప్పారు. దాన్ని కాంగ్రెస్ అడ్డుకుని తీరుతుందని తెలిపారు. తెలంగాణ స్వప్నాన్ని కేసీఆర్ దెబ్బకొట్టారని అన్నారు. మేడిన్ తెలంగాణ.. మేడిన్ చైనా కంటే పెద్ద బ్రాండ్‌గా మారాలని కోరుకుంటున్నానని తెలిపారు.అరు గ్యారంటీలను ఇదే వేదికగా ఆనాడు ప్రకటించామని చెప్పారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. దేశప్రజల వాణి మా మ్యానిఫెస్టో అని చెప్పారు. వారి కోరిక, అభిప్రాయాలే ఈ మ్యానిఫెస్టో అని చెప్పారు. ఐదు గ్యారంటీలు మానిఫెస్టోకు ఆత్మ అని తెలిపారు. మోదీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు అన్యాయం జరిగిందని, వారు నిరుపేదలుగా మారారని అన్నారు.నారీ న్యాయ పథకంలో భాగంగా తాము ప్రతిమహిళకు ఏడాదికి లక్ష రూపాయల చొప్పున ఇస్తామని తెలిపారు. బడా వ్యాపారులకు మోదీ 16 లక్షల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశారని అన్నారు. తాము కిసాన్ న్యాయ్ ద్వారా రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. పంటకు కనీస మద్దతు ధరకు చట్టం తెస్తామని చెప్పారు. తెలంగాణ మాదిరి దేశవ్యాప్తంగా జనగణన చేస్తామని తెలిపారు.



## తెలంగాణలో కాంగ్రెస్ పతనం

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 6, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హామీలను నెరవేర్చే స్థితిలో ఆ పార్టీ లేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన గ్యారంటీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గ్యారంటీలను అమలు చేయకుండా రాహుల్ గాంధీ తెలంగాణకు ఏమొహం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో ఆరు గ్యారంటీలను ఎక్కడ అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ హామీల అమలుపై లేదని విమర్శించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో పదికిపైగా ఎంపీ స్థానాలు గెలుస్తామన్నారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని వెల్లడించారు. 400 సీట్లతో కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని, మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రోజురోజుకు కనుమరుగవుతున్నదని చెప్పారు. తెలంగాణలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతున్నదని తెలిపారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం: సోనియాగాంధీ

**టీ మీడియా, ఏప్రిల్ 6,జైపుర్:**

దేశ ప్రజాస్వామ్యాన్ని మోడీ నాశనం చేశారని కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ ఆరోపించారు. ప్రతిపక్ష నేతలు బీజేపీలో చేరేలా ఒత్తిడి తీసుకొచ్చేందుకు రకరకాల వ్యూహాలు పన్నుతున్నట్లు పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల క్రమంలో రాజస్థాన్ రాజధాని జైపుర్‌లో నిర్వహించినసభలో ఆమె ప్రసంగించారు. గత పదేళ్లలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అసమానతలను పెంచి పోషించే విషయంలో ఏ అవకాశాన్ని విడిచిపెట్టలేదంటూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "దేశంలో ప్రజాస్వామ్యం



ప్రమాదంలో ఉంది. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోంది. తనను తాను గొప్పగా భావించుకుంటున్న మోడీ.. దేశ గౌరవాన్ని మంటగలుపుతున్నారు. నియంతృత్వ పాలనకు సరైన జవాబు చెప్పాల్సిందే" అని ఆమె వ్యాఖ్యానించారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రధానిఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. చైనా దురాక్రమణలపై స్పందించడం లేదని విమర్శించారు. రైతులకు ఏం చేశారో చెప్పాల్సినచోట ఆర్టికల్ 370 గురించి ప్రస్తావించారని.. రాజస్థాన్‌లోని చురూలో ప్రధాని ప్రసంగాన్ని ఉటంకిస్తూ ఎద్దేవా చేశారు.

## 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 6, హైదరాబాద్:**

తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అహంకారం వల్లే 104 ఎమ్మెల్యేల ఉన్న బిఆర్ఎస్ పార్టీ 39కి పడిపోయింది.. ఇందులో 25 మంది కాంగ్రెస్ లో చేరుతున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత చూద్దామన్నా ఇక బీఆర్ఎస్ కనిపించదు అని అన్నారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేసీఆర్ మాట్లాడిన ప్రతీ మాట పచ్చి అబద్ధం అని కొట్టిపారేశారు. పదేళ్లలో తెలంగాణ ఇరిగేషన్ శాఖను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ లాగా పాస్ పోర్టు అమ్మి, కాంట్రాక్టర్లకు బ్రోకర్ల లాగా పనిచేయలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఎవరినో తొక్కడం కాదు.. ఈ ఎన్నికల్లో కేసీఆర్ ను బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఆ ఫ్రస్టేషన్లోనే కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని ఎద్దేవా చేశారు. ఇరిగేషన్ పై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు కేసీఆర్ ఇంట్లో పడుకొని.. ఇప్పుడు 'సిగ్గు, శరం, లజ్జ' అన్నీ వదిలేసి మాట్లాడుతున్నారని సీరియస్ అయ్యారు. కేసీఆర్ లాగా వేరే రాష్ట్రాల్లో మాట్లాడితే ఉరి తీస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు. సూర్యాపేటకు వదిలింది సాగునీళ్ళు కాదని.. తాగునీరు మాత్రమే అని చెప్పారు. కేసీఆర్ లాంటి పొగరుబోతు వ్యక్తిని నేను ఇంకొకరిని చూడలేదని అన్నారు. కేసీఆర్ కమిషన్ల కక్కుర్తి వల్లే అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కాస్త కాళేశ్వరం ప్రాజెక్టుగా మారిందన్నారు. ఈ కరువు కేసీఆర్ తెచ్చింది మాత్రమే.. కాంగ్రెస్ తెచ్చింది కాదని తెలిపారు....



# కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

- మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**

భారతీయ జనతా మహిళా మోర్చా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సదస్సు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అశ్విని రాధ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ.. నవంబర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో మహిళలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలలు అవుతున్న ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదని ఎన్నికల కోడ్ చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి క్యాబినెట్ మీటింగ్ లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని బూటకపు వాగ్దానం చేశారని, మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, నూతన జంటకు లక్ష తో పాటు ఒక తులం బంగారు ఒక్కరికి ఇవ్వలేదని, ప్రతి మహిళకు 2,500/- ప్రతి విద్యార్థికి ఐదు లక్షల ఎడ్యుకేషన్ కార్డు, 18 ఏళ్ల నిండిన విద్యార్థిని విద్యార్థులకు స్కూటీ ఇప్పిస్తానని మాట ఇచ్చారని, ప్రతి రైతుకూలీకి 12,500/-, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేరుతో 24 గంటలు కాదు కదా 10 గంటల విద్యుత్ సరఫరా కావడం లేదని, పెండింగ్ లో ఉన్న 10 లక్షల రేషన్ కార్డు దరఖాస్తుల పరిష్కారం కాలేదని, ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని రేషన్ కార్డు లేక కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత ఉజ్వల యోజన సిలిండర్లు ప్రజలకు అందడం లేదని, ఐదు లక్షల ఆరోగ్యశ్రీని 10 లక్షలకు కేవలం పేపర్లను మాత్రమే పెంచారని రాష్ట్రంలో ఏ ఆసుపత్రిలో కూడా పది లక్షల రూపాయల వైద్యం చేయట్లేదని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిదులను చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టిందని, కాలేశ్వరం పైన త్రిసభ్య కమిటీ అతీగతీలేదని, ఫోన్ టాపింగ్ వ్యవహారంలో తూతూ మంత్రంగా అధికారులను బలిజేసే కుట్ర సాగుతుందని, నాణానికి బొమ్మ బొరుసు లాగా బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని దమ్ముంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలేశ్వరం, ఫోన్ టాపింగ్ పై సిబిఐ విచారణ కోరాలని సవాల్ విసురుతూ మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా ప్రతి కార్యకర్త నాయకుడు రాబోయే 38 రోజులు కార్య క్షేత్రంలో అహర్నిశలు శ్రమించి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి బూటక హామీలతో మరొక్కమారు ఓటు కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులకు కారు కాల్చి వాత పెట్టేలా కమలం గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల సుధా రాష్ట్ర సహకోశాధికారి ఎన్ జ్యోతి రమణ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ

జిల్లా నాయకురాలు రాధమ్మ సూగురు లక్ష్మి సరోజ కవిత అరుణ స్వాతి ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ అధికార ప్రతినిధి పెద్దిరాజు యు మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ యు మోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ మండల అధ్యక్షులు సంద వెంకటేష్ ఐటీ సెల్ కన్వీనర్ విజయ సాగర్ యువమోర్చా నాయకులు ఎద్దుల రాజు మండల ఉపాధ్యక్షులు వాకిటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ మెడలు వంచి.. ఎన్నికల హామీలు అమలు చేయిస్తాం

- ఎమెల్యే హరీశ్‌రావు

**టీ మీడియా, ఏప్రిల్ 6, సంగారెడ్డి :**

కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి.. ఎన్నికల హామీలు అమలు చేయిస్తామని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఊపు తగ్గింది. అరచేతిలో వైకుంఠం చూపించి హామీలను అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేసే పరిస్థితి లేదు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ మోసం చేశారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు. వంద రోజుల తర్వాతే కోడ్ వచ్చింది. రూ. 2 లక్షల రుణమాఫీ, వడ్లకు, మక్కలకు రూ. 500 బోనస్, రూ. 4 వేల ఫించన్, రైతుబంధు రూ.15 వేలు, మహిళలకు రూ. 2500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం, రూ. 4 వేల నిరుద్యోగ భృతి, ఆడపిల్లలకు ఉచిత స్కూటీ అందినవాళ్లే కాంగ్రెస్‌కు ఓటేయండి, అందనివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటేయండి అని హరీశ్‌రావు సూచించారు.



## మున్సిపల్ పదవులను కైవసం చేసుకున్న కాంగ్రెస్


**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**

వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. వనపర్తి మునిసిపాలిటీలో నాలుగు నెలలుగా గందరగోళం సృష్టించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక శనివారం ఏకగ్రీవం అయింది. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎన్నికకు వనపర్తి రెవెన్యూ డివిజన్ అధికారి ఎన్నికల ప్రెసిడెంట్ ఆఫీసర్ గా వ్యవహరించారు. అన్ని పార్టీల నాయకులతో పాటు వనపర్తి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి ఈ ఎన్నికలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా పుట్టపాక మహేష్. మున్సిపల్ వైస్ చైర్మన్ గా పాకనాటి కృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి ఎన్నికల ప్రెసిడెంట్ అధికారాలు పద్మావతి చేతుల మీదుగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ కు, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ యాదవ్ కు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు గా ఏకగ్రీవం కావడం వలన వారికి పదవుల్లో కొనసాగాలని ప్రోసిడింగ్ కాపీని అందజేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిల్ బాడీ, మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో గోసపడుతున్న రైతాంగం

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**టీ మీడియా, ఏప్రిల్ 6, గోదావరిఖని :**



కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర రైతాంగం దిక్కుతోచని స్థితిలో అరిగోశపడుతున్నారని, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ అధిష్ఠానం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం ప్రధాన చౌరస్తాలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టిఆర్ఎస్ పాలనలో రైతు కంటనిండా నిద్రపోయేవాడని రాష్ట్రంలో దాన్య రాసులు, జలసిరులు విలసిల్లాయని తెలిపారు. పదేళ్ల కాలంలో రాష్ట్ర రైతాంగానికి ఎటువంటి కష్టాలు ఇబ్బందులు లేకుండా కేసీఆర్ సంక్షేమ పాలన కొనసాగించారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా ఎండిన పంట పొలాలు ఇంకిన బోరుబావులతో రాష్ట్ర రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉందని చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు లేక నాణ్యమైన కరెంటు లేకపోవడంతో, రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ధర్నాలు ఉద్యమ బాటలో పాల్గొంటున్నారని అన్నారు. పచ్చి అబద్దాలతో మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండిపోయిన పంట పొలాలను అంచన వేసి రైతులకు రు 25వేల నష్టపరిహారం అందజేయాలని, ప్రకటించిన రూ 500 బోనస్ను ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతుల జీవితాల్లో వెలుగులు నింపితే కాంగ్రెస్ ప్రభుత్వం చీకటిమయం చేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి టిఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారి సంక్షేమం కోసం ఉద్యమం చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిటి స్వామి, కౌశిక హరి, గోపాలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, కార్పొరేటర్లు రాజేష్, కన్నూరి సతీష్ కుమార్, కుమ్మరి శ్రీనివాస్,కల్వచర్ల కృష్ణవేణి, సరోజిని, అయితశివకుమార్, ఎన్విరామణారెడ్డి, అంజలి, జడ్పిటిసి నారాయణ, లక్ష్మి, నాయకులు రామ్మూర్తి, రవి, రమేష్, జెవి రాజు, దేవరాజు, మారుతి, మొగిలి శ్రీనివాస్, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మడిదల మండలంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**టీ మీడియా, ఏప్రిల్ 6, పటాన్చెరు :**

నియోజకవర్గం గుమ్మడిదల మండల కేంద్రం భారతీయ జనతా పార్టీ పార్టీ కార్యాలయం ఆవరణంలో శనివారం ఉదయం 10 గంటలకి భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుమ్మడిదల మండల శాఖ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంప గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఈ యొక్క జెండా కార్యక్రమం కొనసాగింది!!! ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు గిద్దె రాజు హాజరయ్యాడు! ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమాల పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్లమెంట్ అభ్యర్థి ఎవరైనా సరే వారిని గెలిపించాలని బూత్ కమిటీ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా రాష్ట్రస్థాయి వరకు బూత్ స్థాయి కార్యకర్తలేదే పై చేయి ఉంటుందని ఆయన దిశ నిర్దేశం చేశారు!! ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల పార్టీ ఉపాధ్యక్షులు కావలి ఐలేష్, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, బిజెపి మండల స్థాయి యువజన సంఘాల నాయకులు ఉదయ్ కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజన లక్ష్మీ, మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ అధ్యక్షులు యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, చారి, బీజేవైఎం మండల అధ్యక్షులు అధ్యక్షులు అనంతరం బాల్రెడ్డి, ఆయా గ్రామల బూత్ కమిటీ అధ్యక్షులు దర్గా నరసింహ, దర్గా స్వామి, పంకజ్రోగుడే, నాగరాజు, వెంకటేశం మహిళా కార్యకర్తలు కల్పన, రోజా రమణి, సరస్వతి, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**టీ మీడియా, ఏప్రిల్ 6, గోదావరిఖని:**



భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ పరిధి జనగామ గ్రామంలో 64వ అధ్యక్షులు పిడుగురాళ్ల శివకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని శనివారం బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ దేశం ఫస్ట్,స్వార్థం లాస్ట్ అనే నినాదంతో పని చేస్తున్నారని తెలిపారు. అనంతరం రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో ఉండే బూతులలో సభ్యులందరూ పాల్గొని క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. 1951 జన సంగ్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండియాలో ఉపాధ్యాయ స్థాపించినటువంటి రాజకీయ పార్టీ 1980లో భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చందడం జరిగిందన్నారు. 500 సంవత్సరాలుగా సాధించలేనటువంటి శ్రీరామచంద్రుని పునర్ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఏ కులానికి, మతానికి ఇబ్బంది కాకుండా దేశం ద్వారా తీర్పు తీసుకొచ్చి బాల రాముని ప్రతిష్టించి దేశ ప్రజలందరి వందనాలు పొందడం జరిగిందన్నారు. ఉచిత వ్యాక్సిన్ అందించారని, ఇతర దేశాలకు కూడా ఉచితంగా అతి తక్కువ ధరకు వ్యాక్సిన్ సప్లై చేసే స్థితికిదేశం ఎదిగిందన్నారు. ఉజ్వాలా యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ తదితర పేద ప్రజలకు పథకాలు అందించడం జరిగిందన్నారు.ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడం కోసం రైతులకు ఆరు గ్యారంటీలను అమలు చేయాలనిడిమాండ్ చేశారు. మరోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించాలంటే 400 సీట్లు గెలవాలని అందులో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గోమాస శ్రీనివాసును కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భీమా సుధీర్,సతీష్, మహేందర్, పృథ్వీరాజ్,రాజ్, రాజ్ కుమార్, బానేష్,నిఖిల్, తిరుపతి బూత్ కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా అందజేసిన ఎండి.అఫ్రోజ్

- ఎంఐఎం మండల అధ్యక్షుడు

**టీ మీడియా, ఏప్రిల్ 7, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా గ్రామంలో నివాసం ఉంటున్న కుటుంబాలకు చీరలు, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. రంజాన్ మాసంలో సేవ చేయడమే దైవ ప్రార్థనకు అసలైన నిదర్శనం, సేవ చేయడం ద్వారానే ఆ అల్లా ఆశీస్సులు లభిస్తాయని ఎండి అఫ్రోజ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎం ఐఎం.అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్, ఉప అధ్యక్షుడు జకీర్, ఎం.డి గౌస్, జాయింట్ సెక్రటరీ అమెర్, సమీర్, ఆమీన్ పాషా, ఇర్ఫాన్ మాల పల్లి మైనారిటీ నాయకులు సలాం తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- బిఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు నిరసన దీక్ష

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం. రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ నిరసన దీక్ష. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ ముందు ధర్నా చౌక్ నందు జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన జరిగింది.నిరసన దీక్షలో రైతులు విజయ్ కుమార్, పురుషోత్తం రెడ్డి, పెంటయ్య, చెన్న రాములు, చీర్ల.కృష్ణ సాగర్,బొజ్జన్న, బీసన్న, యేసు,కురుమన్న, లాలూ నాయక్,సాయిలు, లక్ష్మాయ్య, సుదర్శన్ రెడ్డి, కురుమాన్న కూర్చున్నారు. ఈ సమావేశములో గట్టు యాదవ్, వాకిటి. శ్రీధర్, రమేష్ గౌడ్, కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, కర్రేస్వామీ, రఘుపతి రెడ్డి, దేవర్ల. నరసింహ, గౌడ్ నాయక్ మాట్లాడుతూ రైతులు పంటలు ఎండిపోయి హరిగోస పడుతుంటే ముఖ్యమంత్రి, మంత్రులు ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ చూస్తూ రైతులను అవమానిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు 2లక్షల ఋణ మాఫీ,ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు 25లక్షల ఎక్స్ గ్రేసియ ఇవ్వాలని,ఎండిన ప్రతి ఏకారాకు 25వేల రూపాయల నష్టరిహారం ఇవ్వాలని,ధాన్యం కొనుగోలుపై 500రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో మండలాల అధ్యక్షులు వనం రాములు, వెంకటస్వామి,రాజశేఖర్, జాథ్రు నాయక్,పరంజ్యోతి, అవుల. రమేష్ కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ,కంచె.రవి,నాగన్న యాదవ్, ఉంగలం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్.రహీమ్,సయ్యద్. జమీల్ల్,రవిప్రకాష్ రెడ్డి, రఘువర్దన్ రెడ్డి,జోహేబ్, పి.సురేష్,యుగంధర్ రెడ్డి మర్రికుంట .శ్రీను, సిరి వాటి. శంకర్, శిరిగిరి.మన్యం, బి. అఖిలెందర్, శంతయ్య ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమకొండ-కరీంనగర్ రాకపోకలు బంద్

- మూడునెలల పాటు పక్కదారి

**టీ మీడియా, ఏప్రిల్ 6, హనుమకొండ:**



ఓరుగల్లు మహానగర ప్రజలకు వరద ముప్పు నుండి విముక్తి కల్పించే పనులు ప్రారంభమయ్యాయి. వరదలకు ప్రధాన కారణమైన నయీంనగర్ నాలా విస్తరణ, బ్రిడ్జి పునః నిర్మాణ పనులు షురూ అయ్యాయి. బ్రిడ్జి నిర్మాణ పనుల వల్ల కరీంనగర్ %--% వరంగల్ మధ్య ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మూడు నెలల పాటు వాహనాలు దారి మళ్లిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాల గుండా వెళ్ళాలని సూచిస్తున్నారు.ప్రస్తుత వాహనాల సంఖ్య క్రమంగా పెరిగింది. గతంలో కట్టిన బ్రిడ్జి రాకపోకలకు సరిపోని పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతేగాక ప్రతి వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి ముంపునకు గురవుతోంది. దీంతోనే కొత్త బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నయీంనగర్? వద్ద రూ.8.5 కోట్లతో పాత బ్రిడ్జి కూల్చివేసి కొత్తగా నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది రాష్ట్ర ప్రభుత్వం. ఇటీవలె మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. జూన్? నెలలో వచ్చే వర్షాకాలం దృష్ట్యా.. ఆలోగానే కొత్త బ్రిడ్జి పనులు పూర్తి చేసేలా యాక్షన్? ప్లాన్? తయారు చేశారు.వరంగల్ నుండి కరీంనగర్ వెళ్ళాలంటే హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్, నయీంనగర్, కేయూ జంక్షన్ మీదుగా వెళ్ళాలి. ప్రస్తుతం నయీంనగర్ బ్రిడ్జి పునః నిర్మాణ పనులు జరుగున్నాయి. బ్రిడ్జి కూల్చివేత సందర్భంగా ఈ రహదారి మొత్తం మూసివేశారు అధికారులు. మూడు నెలల పాటు ఈ ప్రధాన రహదారి మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మూడు నెలలు వాహనాల దారి మళ్లింపు ఉంటుందని వెల్లడించారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనదారులు వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సాధించాలి

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజనగరం రవి వ్యవసాయ క్షేత్రంలో ఉపేందర్ ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, బిజెపి వనపర్తి నియోజకవర్గం కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేస్తూ బూత్ కమిటీ ఓటర్ లిస్ట్ ను పరిశీలించడం జరిగింది. కొద్ది రోజులలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు రాజనగరం నుంచి సాధించాలని కార్యకర్తలకు మార్గదర్శనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు నరేష్, శివ, దాసర్ల రవి, రమేష్ పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని పరిశీలించిన చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. అధికారులతో మాట్లాడి జిల్లా గ్రంథాలయం గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తుక్కుగూడ జనజాతర బహిరంగ సభకు వెళ్లే బస్సు ర్యాలీని ప్రారంభించిన జిన్నారం ఎంపిపి రవీందర్ గౌడ్

**టీ మీడియా, ఏప్రిల్ 6, పటాన్ చేరు :**

నియోజకవర్గం జిన్నారం మండలం వివిధ గ్రామల నుండి తుక్కుగూడలో సాయంత్రం జరగనున్న జన జాతర భారీ బహిరంగ సభకు జిన్నారం మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు భారీ బస్సు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ బస్సు ర్యాలీని ఎంపిపి రవీందర్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొడకంచి గ్రామంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజారంజక మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ జెండా కింద ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ సర్పంచ్ శివరాజ్ ,మాజీ ఉపసర్పంచ్ రమేష్, రాజు గౌడ్, సత్యనారాయణ, మహేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, భూమని వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



బిజెపి 44 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు నారాయణ జెండా ఎగరవేశారు. రాంనగర్ కాలనీలో పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో 13వ వార్డు రాంనగర్ కాలనీలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు నారాయణ టిఫిన్ బయట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 13 వార్డు బత్తిని మధు మాట్లాడుతూ బిజెపి పార్టీ నలభై నాలుగు సంవత్సరాలలో భారతదేశాన్ని నాలుగవ స్థానం దేశాన్ని ప్రపంచ దేశాలలో చేసిన నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాదనూ గెలిపించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుల అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, పార్లమెంట దాసరి ప్రవీణకృష్ణ గౌడ్, నరేష్, గోవిందు, పవన్, కార్యదర్శులు రాయన్న సాగర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అతివేగం డ్రైవింగ్ బీభత్సం సృష్టించిన్న కారు

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**



అతివేగం ర్యాష్‌గా డ్రైవింగ్ తో రోడ్డు పక్కన ఆగి ఉన్న బైక్ ను కారు ఢీకొన్న ఘటన శనివారం వనపర్తి జిల్లా మదనాపురం మండలం దంతనూరు గ్రామం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం ప్రశాంతంగా ఉన్న రోడ్డు ఒకసారిగా కారు బీభత్సం సృష్టించటంతో వాహనదారులు అక్కడ ఉన్న ఇటుక బట్టి కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మధ్యాహ్నం సమయం కావడంతో ఎవరూ రోడ్ల మీద లేరని ఒకవేళ ఇదే ప్రమాదం ఉదయం, సాయంత్రం వేళల్లో జరిగి ఉంటే భారీగా ఘోరంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని మండలం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కారు డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొన్నారు. కారు అతివేగంగా రావడంతో ఎదురుగా వస్తున్న వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్ పూర్తిగా దెబ్బతింది.అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఎదురెదురుగా వాహనాలు రాకపోవడంతో భారీ ప్రమాదమే తప్పినట్లు అయ్యిందని పేర్కొన్నారు. కారు డ్రైవర్ మద్యం తాగి అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**





నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి డెలివరీ కోసం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా ఆమెకు బి పాజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్లు నిర్ధారించడంతో నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ వెంటనే స్పందించి అమ్మిపూర్ గ్రామానికి చెందిన రామ్ రెడ్డి తో రక్తదానం చేయించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడారు. డెలివరి అనంతరం 3 పిల్లలకు జన్మనిచ్చిన లక్ష్మి. మానవసేవే మాధవసేవ తల్లి గర్భం నుంచి వచ్చేటప్పుడు ఏమి తీసుకురాలేమో అలాగే పోయేటప్పుడు ఏమి తీసుకుపోలేము కాబట్టి జీవితంలో మనకు చేతనైన సహాయం చేద్దాం అంటూ ఒక నిండు గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసి తల్లి బిడ్డల ప్రాణాలను కాపాడిన రామ్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్, రామ్ రెడ్డి, నరేష్, రాకేష్, రాజు రెడ్డి పాల్గొన్నారు.

## తుక్కుగూడ భారీ బహిరంగ సభకు బయలుదేరిన "కాంగ్రెస్ సైన్యం"

- **జన జాతర సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన**

**కాట శ్రీనివాస్ గౌడ్, నీలం మధు**

**టీ మీడియా, ఏప్రిల్ 6, తుక్కుగూడ :**



పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేడు తుక్కుగూడలో 10 లక్షల మందితో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభ సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి గ్రౌండ్ నుండి తుక్కుగూడ భారీ బహిరంగ సభకు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి, పటాన్ చెరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరిన నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

## జీయర్ ట్రస్టు ఆలయంపై 10 లక్షల డాలర్ల దావా..

**టీ మీడియా, ఏప్రిల్ 6, హ్యూస్టన్:**



టెక్సస్ రాష్ట్రంలోని అష్టలక్ష్మీ ఆలయంలో గతేడాది ఆగస్టులో జరిగిన ఒక మతపరమైన కార్యక్రమంలో 11 ఏళ్ల బాలుడి రెండు భుజాలపై ఎర్రగా కాల్చిన శంఖు, చక్రాల గుర్తులు కల కడ్డీలతో ముద్ర వేయడం వివాదాస్పదమైంది. బాలుడి తండ్రి విజయ్ చెరువు ఆలయం నుంచి, ఆలయ నిర్వహణ సంస్థ జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (అమెరికా) నుంచి 10 లక్షల డాలర్ల నష్టపరిహారం కోరుతూ ఇటీవల దావా వేశారు. తమ కుమారుడిని తన మాజీ భార్య గుడికి తీసుకెళ్లి ముద్ర వేయించడంతో అతడు ఎంతో బాధకు గురయ్యాడని కోర్టుకు తెలిపారు. దీనికి తండ్రి అనుమతి లేదని, టెక్సస్‌లో తల్లిదండ్రుల అనుమతి ఉన్నా లేకున్నా బాలలకు పచ్చబొట్లు పొడవడం, క్రరుపెట్టి ముద్ర వేయడం చట్టవిరుద్ధమని విజయ్ న్యాయవాది బ్రాంట్ స్టోగ్నర్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఆలయ నిర్వాహకులు స్పందించలేదు

## బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతకు వై ప్లస్ సెక్యూరిటీ

**టీ మీడియా, ఏప్రిల్ 6, హైదరాబాద్ :**



పార్లమెంటు ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో బీజేపీ నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొంపెల్లి మాధవీలతకు వై ప్లస్ సెక్యూరిటీని కల్పించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సున్నితమైన ప్రాంతం కావడంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వై ప్లస్ సెక్యూరిటీలో భాగంగా మాధవీలతకు 11 మంది భద్రత కల్పించనున్నారు. ఇందులో ఆరుగురు సీఆర్‌పీఎఫ్ పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ ఆమె వెంట నిత్యం పహారా కాస్తారు. మరో ఐదుగురు సాయుధలైన గార్డులు ఆమె నివాసం వద్ద సెక్యూరిటీగా ఉండనున్నారు.

## కంటోన్మెంట్ ఉపఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థినారాయణన్ శ్రీ గణేష్

**టీ మీడియా, ఏప్రిల్ 6, సికింద్రాబాద్ :**



కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటించింది. నారాయణన్ శ్రీ గణేష్ పేరును ఖరారు చేస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే ఆదేశాల మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణన్ శ్రీ గణేష్ ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయింది.శ్రీగణేష్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీచేసి రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో శ్రీ గణేష్ కు 41,888 ఓట్లు రాగా, లాస్య నందితకు 59,057 ఓట్లు పోలయ్యాయి. దీంతో 17, 169 ఓట్ల తేడాతో లాస్య నందిత విజయం సాధించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గద్దర్ కుమార్తె వెన్నల పోటీ చేసి ఓడిపోయారు. బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఫిబ్రవరి 23న పటాన్ చెరులోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించింది. ఆమె మృతితో కేంద్ర ఎన్నికల సంఘం కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు తేదీని ప్రకటించింది. మే 13న పోలింగ్ జరగనుండగా.. జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. మరోవైపు బీఆర్ఎస్, బీజేపీ ఇంకా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. ఇటీవల బీఆర్ఎస్ ముఖ్యనేతలను లాస్య నందిత కుటుంబ సభ్యులు కలిశారు. వారి ఫ్యామిలీలోని వారికే మరోసారి బీఆర్ఎస్ టికెట్ దక్కే అవకాశం ఉంది.

## సిబిఐ విచారణను వ్యతిరేకిస్తూ..
# కోర్టులో కవిత పిటిషన్

**టీ మీడియా, ఏప్రిల్ 6, ఢిల్లీ :**



ఢిల్లీ లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించించారు. ఈ మేరకు కోర్టులో కవిత తరపు న్యాయవాది నితీష్ రాణా శనివారం పిటిషన్ దాఖలు చేశారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైల్లో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి అనుమతిస్తూ నిన్న కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను నితీష్ రాణా పిటిషన్‌లో ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీబీఐ దరఖాస్తును తమకు అందించలేదని స్పష్టం చేశారు. కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోర్టును కోరారు. కవిత పిటిషన్‌పై ఎప్పుడు విచారణ జరుపుతామో నేడు తెలుపుతామన్న కోర్టు స్పష్టం చేసింది.

# మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడగింపు

**టీ మీడియా, ఏప్రిల్ 6, ఢిల్లీ :**



లిక్కర్ స్కాం కేసులో అరెస్టైన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేత మనీశ్ సిసోడియాకు షాక్ తగిలింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆయన కస్టడీని మరో 12 రోజులు పొడగించింది. ప్రస్తుతం తిహార్ జైలులో ఉన్న సిసోడియా కస్టడీ శనివారంతో ముగియడంతో ఆయనను కోర్టులో హాజరుపర్చారు. ఈ నేపథ్యంలోనే కోర్టు కస్టడీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.కాగా, సిసోడియాను 2023 ఫిబ్రవరి 26న సీబీఐ అరెస్టు చేసింది అనంతరం జ్యుడీషియల్ కస్టడీలో ఉండగా మార్చి 9న ఈడీ అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి ఆయన తిహార్ జైలులోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో పలు మార్లు బెయిల్ పిటిషన్ వేయగా ట్రయల్ కోర్టు, ఢిల్లీ హైకోర్టులు తిరస్కరించిన విషయం తెలిసిందే.

## పీఎస్‌లో ఏసీబీ రైడ్స్.. అడ్డంగా బుక్కైన ఎస్సై

**టీ మీడియా, ఏప్రిల్ 6, మాదాపూర్:**



పోలీస్ స్టేషన్?లో ఎస్ఐ రంజిత్ కుమార్ రూ. 20వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయి నగర్?లో నివాసం ఉంటున్న లక్ష్మణ్ నాయక్ ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నాడు. తన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని లక్ష్మణ్ నాయక్?పై సుధ అనే మహిళ మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయంలో మాదాపూర్ ఎస్ఐ రంజిత్ కుమార్ తనకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్?కు రావాలని పిలిపించారు.ఈ సందర్భంగా బాధితుడు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తనకు 41సి నోటీసులు ఇచ్చి కేసు విషయంలో తమకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఎస్ఐ రంజిత్ కుమార్ డిమాండ్ చేశాడన్నారు. లక్ష రూపాయలు కాకుండా రూ.20 వేలు మాత్రమే ఇవ్వగలనని ఎసిబి అధికారులకు అశ్రయించినట్లు బాధితుడు తెలిపాడు. అనంతరం ఎసిబి డిఎస్పీ అనంద్ కుమార్ మాట్లాడుతూ.. మాదాపూర్ పోలీస్ స్టేషన్?లో తనపై కేసు నమోదు అయ్యిందని.. డబ్బులు ఇవ్వాలని ఎస్ఐ రంజిత్ కుమార్ డిమాండ్ చేస్తున్నాడన్న ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.దీంతో లక్ష్మణ్ నాయక్ రంజిత్ కుమార్?కు రూ. 20 వేలు డబ్బులు ఇస్తున్న సమయంలో రేడ్ హ్యాండ్?గా పట్టుకున్నామన్నారు ఏసీబీ డీఎస్పీ.డబ్బులు తిసుకోనే విషయంలో ఎస్ఐ రంజిత్ కుమార్?తో పాటు రైటర్ విక్రమ్ కు కూడా సంబంధం ఉందన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

**-జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**టీ మీడియా, ఏప్రిల్ 6,జోగులాంబ గద్వాల**



:తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి ప్రస్తుత పరిస్థితిలో త్రాగునీటి సరఫరా అంశంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత వారం జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాల పట్ల చేపట్టిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వచ్చే రెండు నెలల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు అందరూ ప్రతిరోజు నాలుగు గ్రామాలను సందర్శించి ఎల్లో జోన్, ఆరెంజ్ జోన్ వివరాలను అందజేయలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గ్రామాలలో ప్రత్యమ్నయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతి పంపులు బోరు మోటార్లు, పైప్ లైన్ ల మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను సక్రమంగా నిర్వహించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని వచ్చే రెండు నెలలు ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు తరతకుండా చూడాలని సూచించారు సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, జెడ్పి సీఈవో కాంతమ్మ, డిఆర్డిఓ నర్సింగరావు, డిపిఓ వెంకట్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ డీఈలు, ఏఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం లీగ్ ఐడియాలజీ తరహాలో కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రధాని మోదీ

**టీ మీడియా, ఏప్రిల్ 6, ఉత్తరప్రదేశ్ :**



నేటి భారత్‌కు కావాల్సిన ఆశలు, ఆశయాలకు దూరంగా ప్రతిపక్ష పార్టీ ఉందని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ముస్లిం లీగ్ భావజాలాన్ని పోలి ఉన్నదని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ తొలిసారి కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై స్పందించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో స్వాతంత్రోద్యమం నాటి ముస్లిం లీగ్ ఆనవాళ్లు ఉన్నాయని, కొంత భాగం లెఫ్టిస్ట్ భావజాలం నిండి ఉన్నట్లు ప్రధాని ఆరోపించారు. శనివారం యూపీలోని షహరాన్‌పూర్‌లో జరిగిన ఎన్నికల సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. దేశ స్వతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీ కథ కొన్ని దశాబ్దాల క్రితమే ముగిసిందని ప్రజలు అనుకుంటున్నారని మోదీ తెలిపారు. ఆశలు, ఆశయాలు లేని కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోతో దేశాన్ని ముందుకు నడిపించలేదన్నారు. జాతీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ వద్ద ప్రణాళికలు లేవని, దేశ ప్రగతి పట్ల విజన్ కూడా లేదని మోదీ అన్నారు.




## తెలుగుదేశం పార్టీతోనే మహిళాభివృద్ధి

**టీ మీడియా, ఏప్రిల్ 6, మహానంది:**



తెలుగుదేశం పార్టీతోనే మహిళా అభివృద్ధి సాధ్యమని శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి అన్నారు. శనివారం మహానంది మండలం గాజుల పల్లె గ్రామ పరిధిలోని మెట్ట యందు టిడిపి నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు పి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి, ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాములేటి, మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వరావు,ఇర్ఫాన్, మధు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో ఎలుగుబంటి మృతి

**టీ మీడియా, ఏప్రిల్ 6, మహానంది:**

విద్యుత్ షాక్ తో ఎలుగుబంటి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. మహానంది సమీపంలోని తెలుగు గంగ ప్రధాన కాలువ వద్ద అరటి తోటకు పెట్టిన విద్యుత్ వైరు తగిలి మృతి చెందినట్లు డిఆర్ఓ హైమావతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నంద్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దినేష్ కుమార్ రెడ్డి, మహానంది, తిమ్మాపురం వీఆర్వో లు శివ ప్రసాద్, సురేంద్రనాథ్ సమక్షంలో పశువైద్యాధికారి డాక్టర్ కరుణాకర్ పోస్టుమార్టం చేయించి, దహనం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటన మీద విచారణ చేపట్టామన్నారు.



## రూ.5.2 లక్షలు స్వాధీనం

**టీ మీడియా, ఏప్రిల్ 6, మహానంది:**

మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద సరైన పత్రాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ.5.2 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై నాగేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లైయింగ్ స్క్వాడ్ శ్రీనివాసులు, మురళి, రవీంద్ర, నారాయణ రెండు టీంలుగా ఏర్పడి, వాహనాలు తనిఖీ చేస్తుండగా, నంద్యాల నుంచి గిద్దలూరు కు వెళ్తున్న బర్రెల వ్యాపారస్తుల ఓ వాహనంలో రూ.2.14 లక్షలు, మరో వాహనంలో రూ.2.88 లక్షలు స్వాధీనం చేసుకున్నామని, సరైన పత్రాలు లేనందున ట్రెజరీలో అప్పగించినట్లు తెలిపారు.



## రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**టీ మీడియా, ఏప్రిల్ 6, వనపర్తి బ్యూరో :**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో, సోదరభావంతో ఐక్యత మెలిగేవిధంగా ఆ అల్లా ఆశీర్వాదం ఉండాలని ఎంతో కష్టపడి ఉపవాసాలతో దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు అభినందనలు, పండుగ శుభ్భాంక్షలు తెలిపారు.ఈ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి అర్. యస్ ప్రవీణ్ కుమార్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ముస్లిం సర్దార్ ఖాన్,అత్తావుల్లా, గులాం ఖాదర్ ఖాన్,అబ్జాలుద్దిన్, జి. ఎం.గౌస్,సయ్యద్.జహంగీర్, మాజిద్,ఫజల్, జమీల్, జొహెబ్ హుస్సేన్, అలీం, హారిఫ్,ఖాదర్ పార్టీ నాయకులు అభిలాష్ రావు,గట్టు యాదవ్, వాకిటి. శ్రీధర్,పి.రమేష్ గౌడ్, గంధం బాలపీర్, నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు కృష్ణ,నాగన్న యాదవ్, కంచె.రవి, ఉంగ్లాం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,గంధం పరంజ్యోతి, స్టార్.రహీమ్,యుగంధర్ రెడ్డి, దేవర్ల.నరసింహ, ఇనతియాజ్, తదితరులు పాల్గొన్నారు.